




# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com | సంపుటి : 01 | సంచిక : 131 | ఆదివారం, డిసెంబర్ 28, 2025 , | పేజీలు - 06 | వెల : 3/-


## తెలుగు రాష్ట్రాల్లో గజగజ వణికిస్తున్న చలి

హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకు ముదురుతోంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు గణనీ య ంగా పడిపోవడంతో ప్రజలు గజగజ వణికిపో తున్నారు. అనేక జిల్లాల్లో రాత్రి వేళ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరుతుండ టంతో, జనం బయటకు రావాలంటేనే భయ పడుతున్నారు. అయితే, ఈ విపరీతమైన చలి ప్రభావం ఈ నెల 31 వరకు మాత్రమే ఉంటుందని, ఆ తర్వాత వాతావరణంలో స్వల్ప మార్పులు రావచ్చని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం, ప్రస్తుత ం గాలి దిశ తూర్పు మరియు ఆగ్నేయ వైపు నుండి వీస్తోంది. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు నెలకొంటుంది. ముఖ్య ంగా సాధారణం కంటే 2 నుండి 4 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. తగ్గుముఖం పట్టినట్లు అనిపించినా, మళ్ళీ సంక్రాంతి పండుగ సమయంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచ నా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది.

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

**ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నాం**

**హైదరాబాద్‌కు నేరస్థులు రవాలంటే భయపడాలి**

**కఠినంగా వ్యవహరిస్తూ గట్టి చర్యలు తీసుకుంటున్నాం**

**గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య**

**న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే**

**వార్షిక నివేదిక విడుదల సందర్భంగా కమిషనర్**



**హైదరాబాద్,డిసెంబర్ 27:** నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు

మిగతా2లో...



## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

**● ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం**

**● కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 27:** దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శ లు గుప్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు. నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర దాడిగా ఖర్గే అభివర్ణించారు. 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే విమర్శించారు. జఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తు న్నారని ఆరోపించారు.

మిగతా2లో...



## బంగ్లాదేశ్‌లో హిందువులను రక్షించాలి

**- ప్రతి ఒక్కరూ ఇందుకోసం గళమెత్తాలి**

**- బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**

**అమరావతి,డిసెంబర్ 27 :** బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన మాధవ్..

మిగతా2లో...

## మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

**పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్**



2లో

## పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే...

**సెమీ ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్**

**పంచాయితీలకు మీ అబ్బ సొమ్ము ఇవ్వడం లేదు**

**రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్‌ది**

**మళ్లీ కెసిఆర్ సిఎం కావాలన్నదే జనం మాట**

**ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా**

**మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కెటిఆర్ ఎదురుదాడి**



**మహబూబాబాద్,డిసెంబర్ 27 :** రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే నని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్మందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచిం చారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం

మిగతా2లో...

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

**- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి**

**- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి**

**- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం**



**హైదరాబాద్,డిసెంబర్ 27:** రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతు న్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు

మిగతా2లో...



## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

**వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు**

**హైదరాబాద్,డిసెంబర్ 27:** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్ట్‌ల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

**● పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు ● అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**



**హైదరాబాద్,డిసెంబర్ 27:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజు రోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిం చారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకు న్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతు న్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి.

హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే...

మిగతా2లో...

# మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

**హైదరాబాద్,డిసెంబర్ 27:** మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగు తోంది. మాసాబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 17న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వి ని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్‌ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుం చి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్‌ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తు న్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6-8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.తెలంగాణలో జనవరి రెండో వారం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలు, ఆపైన నమోదవుతాయని వాతావరణ వివరాలు, ముందస్తు అంచనాలు అందించే 'స్కైమెట్ ' వెబ్‌సైట్ అంచనా వేసింది. మరో వాతావరణ వెబ్‌సైట్ అక్యువెదర్.. జనవరి తొలివారం తర్వాత చలి నుంచి ఉపశమనం ఉంటుందని, నెలాఖరుకల్లా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18-19 మధ్యకు చేరుతాయని పేర్కొంది. ఈనెల 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు కొనసాగుతాయని.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 3-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ నిపుణులంతా చెబుతున్నారు. సాధారణంగా 12 డిగ్రీలకుపైన ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కాంక్రీటు గోడలు, శ్లాబులు ఆ చల్లదనానికి పెద్దగా ప్రభావితం కావు. అంతకన్నా ఎంత తగ్గుతూ పోతే.. అంతగా చల్లబడి, 'ప్రభావం అంతగా పెరుగుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు 8, 9 డిగ్రీలకు తగ్గిపోతే... గోడలు, శ్లాబు నుంచి తర్వాతి రోజంతా చల్లదనం వెలువడుతూనే ఉంటుంది. దానితో బయటికంటే ఇంట్లో చలి ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది వానలు ఎక్కువగా కురవడం, ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి.

# పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే...

(మొదటి పేజీ తరువాయి)

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేడు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడు తున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలని, మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని కేటీఆర్ విమర్శించారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేదని ఎద్దేవా చేశారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా-ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు.పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని చెప్పారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్ట్‌లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్ట్‌లకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

## పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట: మంత్రి

**జగిత్యాల,డిసెంబర్ 27:** రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పాడి రైతులకు అండగా నిలిచిందన్నారు. శనివారం నక్కలపేటలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు ప్రభుత్వం రూ.4,43,70,974 ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు అదుపులో ఉంటాయన్నారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి, గొర్రెల పెంపకం చేపట్టాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు.

# ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు.కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని ఖర్గే చెప్పారు. 2026 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని ఆయన ప్రకటించారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులను రక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దురాగతాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రాజకీయ పార్టీ బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనించి.. పొరుగు దేశంలో హిందువుల రక్షణ కోసం గళం విప్పాలని కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారని మాధవ్ పేర్కొన్నారు. హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు కొంత ఊరట నిస్తున్నాయన్నారు. భారత విదేశాంగశాఖ బంగ్లాదేశ్‌పై ఘాటు గానే స్పందించిందన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు మాధవ్.

# నేడు అయోధ్యకు సిఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివార) షెడ్యూల్ బిజీ బిజీగా ఉండనుంది. హైదరాబాద్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. అయోధ్య రామ జన్మభూమిలోని శ్రీ రాముడు దర్శనం చేసుకోనున్నారు. మూడు గంటల పాటు అయోధ్యలో శ్రీ రాముని సన్నిధానంలో ఉండనున్నారు. సాయంత్రం ఐదు గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకోనున్నారు.సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం విదేశీ పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 30వ తేదీ ఉదయం విదేశాలకు సీఎం కుటుంబం బయలుదేరనుంది. తిరిగి జనవరి నాలుగో తేదీన రానున్నారు. వ్యక్తిగత పర్యటన కోసం సీఎం చంద్రబాబు విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం.

# దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా..?

- దుందిబీ నదిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఇసుకదోపిడీ
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**నాగర్ కర్నూల్,డిసెంబర్ 27:**మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోజాగృతి జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టకి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్ట్‌కి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నాము.. హైదరాబాద్ వాసులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు.డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశాము.. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయడానికి కసరత్తు చేస్తున్నాము.. ఈ ఏడాది మాదిరిగానే 2026 ఏడాదిలో హైదరాబాద్ వాసులందరూ కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నాము.. సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టారు.. 30 కోట్లు రికవరీ చేశాం.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా మారింది.. ఎక్కడ అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశాము.. తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ పోలీసు, దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ గా మంచి పేరుగాంచింది. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావు భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలి అంతేగాని ఒకరినొకరు చంపుకోవడం

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణీ






**కామారెడ్డి, డిసెంబర్ 27(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చెస్ నెట్‌వర్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాల్, జిల్లా విద్యాధికారి ఎస్. రాజు, ప్రవాస భారతీయుడు రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాల్ మాట్లాడుతూ, చెస్ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప కానుక అని, దీని ద్వారా విద్యార్థుల్లో మేధా సామర్థ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ, నిర్ణయ సామర్థ్యాలు పెరుగుతాయని అన్నారు. విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి, గుకేష్, అర్జున్ ఇరిగేశి వంటి భారత ప్రముఖ చెస్ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చెస్ నెట్‌వర్క్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రవాస భారతీయుడు రాజారెడ్డి మాట్లాడుతూ, తాను ఈ ప్రాంతానికి చెందినవాడినని, మాతృభూమికి సేవ చేయడం తన అదృష్టమని అన్నారు. ప్రస్తుతం అమెరికాలో సియారా అట్లాంట్ సంస్థ ద్వారా అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నానని తెలిపారు. భారత యువత కోసం విద్య, వ్యవసాయం, పరిశోధన, ఉపాధి రంగాల్లో కే హబ్ ద్వారా సహకారం అందిస్తున్నామని, రానున్న రోజుల్లో కామారెడ్డి జిల్లాలో సైన్స్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. జిల్లా విద్యాధికారి ఎస్. రాజు మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధికి చెస్ బోర్డులను అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెస్ నెట్‌వర్క్ ముఖ్య కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ, చెస్ ద్వారా విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, వ్యక్తిగత వికాసం పెరుగుతుందని, రానున్న రోజుల్లో చెస్ శిక్షణ కార్యక్రమాలు, టోర్నమెంట్లు నిర్వహించి చెస్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. డీఎస్ఓ సిద్ధిరామిరెడ్డి మాట్లాడుతూ, చెస్ సైన్స్ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, కామారెడ్డి జిల్లాలో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు మరింత సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధి నితిన్ దేశాయ్, ఈసీఈబీ చైర్మన్ ఎన్. లింగం, సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఆర్. సుధాకర్ గౌడ్, అంతర్జాతీయ చెస్ కోచ్ కంది రవి, నిజామాబాద్ జిల్లా చెస్ ప్రతినిధి వాసు గౌడ్, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మా రెడ్డి మోహన్ రెడ్డి, రాజారెడ్డి, డా. నారాయణ గుప్తా, చెస్ క్లబ్ సౌత్ క్యాంపస్ విద్యార్థులు, మండ లంలోని పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెరగనున్న చలి తీవ్రత

**- ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**




**ఆదిలాబాద్**
- కొమురం భీం
- సంగారెడ్డి
- మెదక్
- మంచిర్యాల
- కామారెడ్డి

కనిష్ట ఉష్ణోగ్రతలు 10ీ%జ% కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3ీ%జ% వరకు తగ్గనున్నాయి.
ప్రజలు అప్రమత్తంగా ఉండండి

# ఈనెల 30న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల చివరితేది

**కామారెడ్డి,డిసెంబర్ 27(డిడి9 వార్త):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మక్క కొనుగోళ్లు ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతాయని కామారెడ్డి జిల్లా మార్కెట్ డీఎం శేషిధర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీ లోగా కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చిన ప్రతి రైతు యొక్క మక్కను పూర్తిగా కొనుగోలు చేసి, ఆ తరువాత కొనుగోలు కేంద్రాలను మూసివేస్తామని తెలిపారు. కావున కామారెడ్డి జిల్లా మక్క పండించే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా విక్టర్ ఎన్నిక ఘనంగా సన్మానం

**కామారెడ్డి, డిసెంబర్ 27(డిడి9 వార్త):** డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ను కామారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి మాట్లాడుతూ విక్టర్‌కు శు



భాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయిలో అధికారుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు రాజలింగం, సంతోష్ కుమార్, ఠాగూర్, నిజాం, తురబ్ అలీ, శశి కిరణ్, శివకుమార్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం బీర్కూర్ యువత సేవా కార్యక్రమం


**- "ఆపదలో ఉన్నవారికి అండగా నిలుద్దాం" అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న బీర్కూర్ యువకులు**

**బాన్సువాడ, డిసెంబర్ 27(డిడి9 వార్త)**
: బీర్కూర్ మండల కేంద్రంలోని పోచారం కాలనీకి చెందిన మైనార్టీ కుటుంబానికి, గ్రామానికి చెందిన కుర్రి కృష్ణ ఆధ్వర్యంలో యువకుల బృందం ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం బస్తాలు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఉస్మాన్ కుమార్తె వివాహానికి తమవంతు సహకారంగా ఈ సహాయం అందించినట్లు కుర్రి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే, యువకులందరం టీం వర్క్‌గా ఏర్పడి, తమకు సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**జుక్కల్,డిసెంబర్ 27(డిడి9 వార్త):**


ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో భాగంగా, శనివారం బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్‌ను కట్ చేసి, వేడుకలకు హాజరైన క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని, అన్ని మతాల సారాంశం మానవత్వమేనని అన్నారు. క్రీస్తు ఎంచుకున్న మార్గం ప్రతి ఒక్కరికీ దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. అంతేకాక ఏసు ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# నేడు గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సభ



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 27(డీడీ9 వార్త):** ప్రముఖ మానవ హక్కుల ఉద్యమ నేత, సీనియర్ న్యాయవాది, అభ్యుదయవాది దివంగత గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 28న ఆదివారం స్మారకోపన్యాస సభను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం నగరంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు, మానవ హక్కుల వేదిక ప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు. నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మగుట్టలో గల మాధవరావు నివాసం వద్ద ఆదివారం ఉదయం 11 గంటలకు ఈ స్మారకోపన్యాస సభ ప్రారంభం కానుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా నల్సార్ న్యాయ శాస్త్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీ క ృష?దేవరావు హాజరుకానున్నారు. గౌరవ అతిథిగా మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.జీవన్ కుమార్ పాల్గొని ప్రసంగించనున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పెన్షనర్స్ యూనియన్ నాయకులు రామ్మోహన్రావు, సిర్ప హనుమాన్లు, ఈవిల్ నారాయణ, లావు వీరయ్య, సిరా ేలింగయ్య, రాధా కిషన్, ప్రసాదరావు, ప్రేమలత, దీన సుజన, పుష్పవల్లి, అమీరుద్దీన్, బాల దుర్గయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు. మాధవరావు ఆశయ సాధనకు, హక్కుల పోరాటాలకు గుర్తింపుగా నిర్వహించే ఈ సభకు మేధావులు, న్యాయవాదులు, అభ్యుదయవాదులు తరలిరావాలని ఈ సందర్భంగా ప్రతినిధులు కోరారు.

# న్యూఇయర్ కి ఫ్యామిలీతో ఉంటారా జైల్లో ఉంటారా: సజ్జనార్




**హైదరాబాద్ :** జనవరి 1 వరకు స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ కొనసాగుతుందని హైదరాబాద్ సజ్జనార్ పేర్కొన్నారు. 2025 వార్షిక నేర నివేదిక విడుదల సందరరేగా పౌరులను హెచ్చరించారు. 'మద్యం తాగి పట్టుబడితే జైల్లో వేయటం ఖాయం. %న్ణ% మొత్తం ఇప్పటికే న్యూ ఇయర్ డ్రంకెన్ డ్రైవ్ నడుస్తోంది. ఈ ఏడాది నగరంలో నేరాలు 15% తగ్గాయి. పోక్సో కేసులు కూడా తగ్గుముఖం పట్టాయి. 368 కేసుల్లో రూ.6.45 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశాం' అని తెలిపారు.

# కాశీ విశ్వేశ్వరుని సన్నిధిలో పేరిణి శివతాండవం

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** కాశీ మ్యూజిక్ అండ్ డాన్స్ ఉత్సవ్ 2025లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక వేడుకల్లో తెలంగాణ కళా వైభవం ఉట్టిపడింది. శ్రీ సాయి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామానికి చెందిన ప్రముఖ పేరిణి నాట్యకారుడు పేరిణి సతీష్ తన బృందంతో కలిసి ప్రదర్శించిన 'పేరిణి శివతాండవం' భక్తులను పరవశింపజేసింది. చారిత్రక ప్రాధాన్యత కలిగిన పేరిణి నాట్యాన్ని వారణాసి వంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో ప్రదర్శించడం విశేషం. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తూ, కళాకారులు ప్రదర్శించిన వీరనృత్యం ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. సతీష్ బృందం అభినయం, పాదగతి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, కాశీ పురవీధులు శివనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ కళకు దక్కిన అరుదైన గౌరవం : ఈ సందర్భంగా శ్రీ సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ, వైజాగ్ ఆర్టిస్ట్ ఫ్యాక్టరీ సభ్యులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్కృతులను ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. తెలంగాణ గడ్డపై పుట్టిన పేరిణి నాట్యాన్ని కాశీ వేదికపై ప్రదర్శించడం ఆ కళకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. పేరిణి సతీష్ బృందం ప్రదర్శన కళాత్మకంగా, ఆధ్యాత్మికంగా అత్యంత వైభవంగా సాగిందని వారు ప్రశంసించారు. అద్భుత నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్న పేరిణి సతీష్ బృందాన్ని ఆలయ అధికారులు, స్థానిక ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారిని శాలువాలతో కప్పి, మెమెంటోలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నాది బీజేపీపార్టీనే, బీజేపీ మద్దతుతో గెలిచాను బీజేపీ లోనే ఉంటాను

**- బుతాయి (బి)సర్పంచ్ గరులే పూజ జె జె రావ్.**




**బజార్ హత్నూర్, డిసెంబర్ 27 (డిడి9వార్త)ః** తాను బిజెపి బలపరచితేనే గెలిచాను, నాది బిజెపి పార్టీ బిజెపిలోనే ఉంటాను అని బజార్ హత్నూర్ మండలం లోని భూతాయి (బి )పంచాయతీ నుంచి గెలుపు పొందిన సర్ప%శీ%చ్ గరులే పూజ జేజే రావు శనివారం రోజు స్పష్టత ఇచ్చారు. ఈ రోజు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీ జి నగేష్ ని శాలువాతో సన్మానించారు. బుతాయి (బి )సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులను కూడా ఎంపీ శాలువాలతో సన్మానించి అభినందించారు.అనంతరం భూతాయి(బి) సర్పంచ్ మాట్లాడుతూతానుగౌరవప్రదమైనప్రజాప్రతినిధులను మర్యాద పూర్వక ముగా కలవడానికి వెళ్ళినపుడు సన్మానం పేరుతో బిజెపి ఏతర కండువా కప్పారనితెలిపారు. తాను,మా కుటుంబం మునుపటి నుంచి బీజేపీ పార్టీకి విధేయత కలిగిన వాళ్ళము, బిజెపి నుంచి వెళ్ళమని ఇకముందు కూడా బీజేపీ లోనే ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, నాయకులు నానం రమణ, ఉప సర్పంచ్ పవార్ సూర్యకాంత్ , ముండే మారుతి, దినేశ్, దత్తా, హనుమంత రావు, బాలాజీ, విట్టల్, పవార్ భీమ్రావు,సాయి,మాయ మీట్కారే, యశ్వంత్ ముండే, ఈశ్వర్, రాజు, కేదార్ క ృష?,భూతాయి (బి )పంచాయతీ వార్డు సభ్యులు ముండే దత్తా, యాదవ్ దుమారే, కిషన్ ఆర్కే, వందన మెట్కర్, శ్రీపతి కుల్బర్జ్ తదితరులు పాల్గొన్నారు.




# రైతు భరోసా పథకంలో నకిలీ క్లెయిమ్‌లకు చెక్




**(డిడి9వార్త)** పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉపగ్రహ మ్యాపింగ్‌ను వినియోగించనుంది. రబీ సీజన్‌లో సాగులో ఉన్న భూములనే గుర్తించి అర్హులకే ?6,000 ఎకరాకు ఆర్థిక సహాయం అందించనుంది. ఈ చర్యతో కనీసం ?2,000 కోట్ల ఆదా ఉంటుందని అంచనా.

# పెన్షనర్ల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నిజామాబాద్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు పిలుపునిచ్చారు. శనివారం నిజామాబాద్ నగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో సభల ప్రాముఖ్యతను వివరించారు. ఈ నెల 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయి. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్ డీఏల విడుదల, ఆరోగ్య కార్డుల అమలు వంటి కీలక అంశాలపై ఈ సభల్లో చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు అందరూ సమన్వయంతో కదిలి, హైదరాబాద్‌లో జరిగే ఈ మహాసభలకు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరి హక్కుల సాధన కోసం ఈ సభలు దిక్సూచిగా మారతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# బోధన్‌లో వైభవంగా అయ్యప్ప మండల పూజ



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం మండల పూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, సహస్రనామార్చన, గణపతి హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సిర్ప సుదర్శన్, మోత్కూరి సాయిలు గురుస్వాములు 18వ సారి శబరిమల యాత్రకు సిద్ధమవుతున్న సందరాన్నే పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. జగ్జీవన్ గురుస్వామి నేత ృత్వంలో వీరికి రుషితుల్య పూజ, ఆవబ ృత స్నానము, దండ ప్రధానోత్సవం నిర్వహించారు. సాయంత్రం వేళ వీరిని ఘనంగా సన్మానించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి పడిపూజ కన్నుల పండువగా సాగింది. మణికంఠుని నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు, అయ్యప్ప స్వాములకు అన్నదాన (భిక్ష) సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షులు శివన్నారాయణ, కార్యదర్శి చక్రవర్తి, కోశాధికారి కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, పెద్ద సంఖ్యలో గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో రెచ్చిపోయిన ఏటీఎం దొంగలు

**- రూ.30 లక్షలు అపహరణ**

**- ఘటనా స్థలాలను పరిశీలించిన ఇన్చార్జి సీపీ రాజేష్ చంద్ర**

**- గాలింపు కోసం ఐదు ప్రత్యేక బృందాల ఏర్పాటు**

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగరంలో గుర్తుతెలియని దొంగలు తెగబడ్డారు. తెల్లవారుజామున రెండు వేర్వేరు ప్రాంతాల్లోని ఏటీఎంలే లక్ష్యంగా దాడులు చేసి, సుమారు రూ.30 లక్షల నగదుతో ఉడాయించారు. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ భారీ దోపిడీ నగరంలో కలకలం రేపింది. టౌన్-4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్ర రోడ్డులో ఉన్న డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎం, టౌన్-5 పరిధిలోని వర్ని చౌరస్తాలో గల ఎస్బీఐ ఏటీఎంలపై దుండగులు దాడి చేశారు. గ్యాస్ కట్టర్లతో ఏటీఎంలను కట్ చేసి లోపల ఉన్న నగదును దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. సుమారు 30 లక్షల రూపాయల మేర నగదు చోరీకి గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. విషయం తెలిసిన వెంటనే నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ (కామారెడ్డి ఎస్పీ) ఎం.రాజేష్ చంద్ర సంఘటనా స్థలాలను సందర్శించారు. ఏటీఎం పరిసరాలను క్షుణ?ంగా పరిశీలించిన ఆయన, దొంగలు లోపలికి ప్రవేశించిన తీరు, వెళ్లిన మార్గాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కేసు ఛేదనకు సీపీ ఐదు ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేశారు. క్లూస్ టీమ్ సంఘటనా స్థలం నుంచి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించింది. నగరంలోని ప్రధాన కూడళ్లు, ఏటీఎం పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీని సాంకేతిక నిపుణుల సాయంతో విశ్లేషిస్తున్నారు. జిల్లా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలను ముమ్మరం చేయాలి. రాత్రి వేళల్లో బ్యాంకులు, ఏటీఎంల వద్ద మొబైల్ పెట్రోలింగ్ పెంచాలి. ఏటీఎంల వద్ద అలారం వ్యవస్థలు, వెలుతురు సరిగ్గా ఉండేలా బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి, ఏసీపీ రాజా వెంకటరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఎస్హెచ్ఓలు సతీష్ కుమార్, శ్రీనివాస్ రాజ్, ఎస్ఐ గంగాధర్, బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఆర్టీసీలో పోస్టులకు 30 నుంచి దరఖాస్తుల స్వీకరణ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ)లో ఉద్యోగాలకు ఈ నెల 30 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ పోలీసు నియామక మండలి సంచాలకులు వి.వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీలో 84 ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ, 114 మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీలు కలిపి మొత్తం 198 పోస్టుల కోసం ఇటీవల ప్రకటన విడుదలైంది. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 30 ఉదయం 8 గంటల నుంచి 2026 జనవరి 20వ తేదీ సాయంత్రం 5 గంటల వెబ్‌సైట్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అందులో పేర్కొన్నారు. ఈ పోస్టులకు సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం, ఇతర వివరాలు ఇదే వెబ్‌సైట్లో ఉన్నాయని ఆయన తెలిపారు.

# ఈవో నిర్లక్ష్యమే శంభులింగేశ్వర ఆలయంలో చోరీ

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగరంలోని చారిత్రాత్మక శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఇటీవల పట్టపగలే జరిగిన దొంగతనం దేవాదాయ శాఖ అధికారుల అసమర్థతకు, నిర్లక్ష్యానికి నిదర్శనమని దేవాలయాల పరిరక్షణ సమితి కన్వీనర్ హెూటల్ ప్రసాద్ మండిపడ్డారు. వేలాది సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన ఆలయానికి రక్షణ కల్పించడంలో ఈవో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయ నిర్వహణను గాలికి వదిలేసి, ఇతర ఆలయాల అదనపు ఛార్జ్ పేరుతో ఈవో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. భద్రత గురించి ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, ఈ వైఖరి చూస్తుంటే దొంగలతో అధికారులకు ఏవైనా ఒప్పందాలు ఉన్నాయా? అనే అనుమానం కలుగుతోందని ధ్వజమెత్తారు. ఆలయ భూములను



అన్యమతస్తులు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లుగా ఆక్రమణలను తొలగించాలని పోరాటం చేస్తున్నా ఫలితం లేకపోవడం వల్లే నేడు దొంగలు పట్టపగలే పూజా సామాగ్రిని దోచుకెళ్లే స్థాయికి చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రస్తుత ఈవోను వెంటనే సస్పెండ్ చేసి, ఆలయ అభివ ృద్ధికి కట్టుబడి ఉండే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని కోరారు. ఆలయ రక్షణ కోసం పగలు, రాత్రి వేళల్లో ఇద్దరు వాచ్‌మెన్లను తక్షణమే నియమించాలని, ఆలయ ప్రాంగణంలోని అక్రమ కట్టడాలను, దుకాణాలను తొలగించి దేవాలయ పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు. అధికారుల తీరు మారకుంటే ఆందోళనలు ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయాల పరిరక్షణ సమితి సభ్యులు స్వామి, కిషన్, రామరాజు, నాని, రాజేష్, రాహుల్, ప్రతాప్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ 'చిందు'లేస్తే జైలుకే.. నిజామాబాద్ పోలీస్ హై అలర్ట్

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** నూతన సంవత్సర వేడుకల ముసుగులో హద్దులు మీరుతామంటే పోలీసులు ఊరుకోబోరు. "సెలబ్రేషన్స్" పేరుతో రోడ్లపై అలజడి స ృష్టించే వారిని కట్టడి చేసేందుకు నిజామాబాద్ పోలీసు యంత్రాంగం భారీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. జిల్లాలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాలు జారీ చేశారు. ఫామ్ హౌస్‌లు, క్లబ్‌లు, గేటెడ్ కమ్యూనిటీల్లో నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలకైనా పోలీసుల అనుమతి తప్పనిసరి. పరిమితికి మించి శబ్ద కాలుష్యం కలిగించే డి.జె సౌండ్ సిస్టమ్‌లను వాడితే సీజ్ చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ ృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారి ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశమున్నందున ఈ నిర?యం తీసుకున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల నుండే జిల్లా అంతటా ప్రత్యేక బ ృందాలు రంగంలోకి దిగనున్నాయి. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు ఫోటో, వీడియో గ్రాఫీ రికార్డింగ్‌లు చేస్తామని, పట్టుబడిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, ఒకవేళ పట్టుబడితే వాహన యజమానులదే బాధ్యత అని హెచ్చరించారు. బైకుల సైలెన్సర్లను తొలగించి రోడ్లపై విక ృత శబ్దాలు చేస్తూ ప్రయాణిస్తే వాహనాలను అక్కడికక్కడే స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధం. ట్రిపుల్ రైడింగ్ మరియు అతివేగం ప్రాణాలకే ముప్పు.. నిబంధనలు పాటించండి. గుంపులుగా చేరి రోడ్లపై కేకలు వేయడం, వాహనాలతో ర్యాలీలు చేయడం చేయరాదు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి. జిల్లా ప్రజలందరూ పోలీసుల నిబంధనలకు సహకరించి, వాతావరణంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని సీపీ కోరారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** భీమ్గల్ పట్టణంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు అశ్విని రెడ్డి హాస్పిటల్స్ యాజమాన్యం అండగా నిలిచింది. హైకోర్టు అడ్వకేట్ అశ్విని రెడ్డి మరియు నవీన్ గార్లు తమ తండ్రి, స్వర్గీయ మధుసూదన్ రెడ్డి (రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్) జ్ఞాపకార్థం శనివారం పాఠశాల విద్యార్థులకు 60 జతల క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వారు ఆకాంక్షించారు. తన తండ్రి ఫిజికల్ డైరెక్టర్‌గా క్రీడా రంగానికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, వారి స్మారకార్థం ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను అందజేసిన అశ్విని రెడ్డి హాస్పిటల్స్ యాజమాన్యానికి భీమ్గల్ మండల ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.స్వామి, ఫిజికల్ డైరెక్టర్ రమణ, ఉపాధ్యాయులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత




క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పేట సంఘం అధ్యక్షులు టి.విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ వంశీ, డాక్టర్ రామాచారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్యామ్రావ్ గూడలో ఆటల పోటీలు ఆరంభం.





**బజార్ హత్నూర్, డిసెంబర్ 27(డిడి9వార్త):-** బజార్ హత్నూర్ మండలంలోని న్యూ అనంతపూర్ గ్రామ పంచాయతీ పరిదిలోని గ్రామం ఐన శ్యామ్రావ్ గూడ గ్రామం లో వాలీబాల్ టోర్నమెంట్ శనివారం రోజు ప్రారంభం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమం కు వచ్చిన ముఖ్య అతిథులు సర్పంచ్ సిడం హిర బాయి, సిడం మాన్కు, పోరెడ్డి శ్రీనివాస్,నానం రమణ లను ఆగ్రామ ఉప సర్పంచ్ ఎర్ర సీతారాం సాధరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. అట్లనే వివిధ గ్రామ పటేళ్లుకు కూడా,క్రీడలను తిలకించుటకుగ్రామస్తులు,పలు గ్రామముల క్రీడాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భీమ్‌గల్‌లో వైభవంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

**నిజామాబాద్, డిసెంబర్ 27 (డీడీ9 వార్త) :** భీమ్‌గల్ పట్టణంలోని చొక్కయ్యగుట్ట ప్రాంతంలో వెలిసిన అయ్యప్ప స్వామి ఆలయంలో ఆరట్టు ఉత్సవాలు కన్నులపండువగా జరిగాయి. శనివారం ఉదయం స్వామివారి సన్నిధానంలో గురుస్వాములు పోల్కం సుదర్శన్, భూమేష్, రత్నంల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవ విగ్రహాన్ని రథంపై ప్రత్యేకంగా అలంకరించి, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. బడా భీమ్‌గల్ చౌరస్తాలోని హనుమాన్ ఆలయం వద్ద మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ రథానికి ప్రత్యేక పూజలు చేసి యాత్రను ప్రారంభించారు. ముచ్కూరు చౌరస్తా, నంది గల్లి, అంగడి బజార్ మీదుగా సాగిన ఈ ఊరేగింపులో అయ్యప్ప స్వాములు రంగులు పూసుకొని, భజనలు చేస్తూ న ృత్యాలు చేయడం భక్తులను అలరించింది. అనంతరం ఆలయ సమీపంలోని కోనేరును పంపానదిగా



భావిస్తూ స్వామివారికి జలకలాట కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రాత్రి పవన్ శర్మ గురుస్వామి పర్యవేక్షణలో ఘనంగా పడిపూజ, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి పూజలు నిర్వహించారు. బండి బాలక ృష? కుటుంబ సభ్యులు భిక్షాదాతలుగా వ్యవహరించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకలో పట్టణ సీఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, అయ్యప్ప సేవా సమితి ట్రస్ట్ సభ్యులు యాదగిరి, రాజశేఖర్, రమేష్ గురుస్వామి, సర్వ సమాజ కమిటీ అధ్యక్షులు నీలం రవి, వివిధ పార్టీల నాయకులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భీంగల్ ఎస్సై కే.సందీప్‌కు ఘనంగా వీడ్కోలు

**నిజామాబాద్, డిసెంబర్ 27 (డీడీ9 వార్త) :** భీంగల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) గా పనిచేసి, నిజామాబాద్ 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న కే.సందీప్ ను సర్వ సమాజ్ కమిటీ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ.. ఎస్సై సందీప్ భీంగల్‌లో పనిచేసిన స్వల్ప కాలంలోనే ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ప్రసిద్ధ లింబాద్రి గుట్ట జాతరను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పర్యవేక్షించారు. మండలంలోని గ్రామాల్లో సైబర్ క్రైమ్, మత్తు పదార్థాల వినియోగం, మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్త ృత అవగాహన కల్పించారు. పట్టణంలో తలెత్తిన వివిధ సమస్యల పరిష్కారంలో ఎస్సై ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకరించేవారని తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఆయన కుటుంబంతో సంతోషంగా, సంపూర? ఆరోగ్యంతో ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు బార్ల మోహన్, క్యాషియర్ హరీష్, రైటర్ పార్స నవీన్, మరియు సభ్యులు మహేందర్, పసుల నితీష్, చెప్పాల రాకేష్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు



# మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే

**- వారం రోజుల్లో 129 కేసులు.. పది మందికి శిక్ష**

**- రూ.8.80 లక్షల జరిమానా విధించిన కోర్టు**

**నిజామాబాద్, డిసెంబర్ 27 (డీడీ9 వార్త) :** మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నా కొందరిలో మార్పు రావడం లేదు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత వారం రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 19 నుంచి 26 వరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 129 మందిని పోలీసులు ఆయా నియోజకవర్గాల్లోని న్యాయస్థానాల్లో హాజరుపరిచారు. కేసులను విచారించిన న్యాయమూర్తులు నిందితులకు కలిపి మొత్తం రూ. 8,80,000 జరిమానా విధించారు. వీరిలో నేరం తీవ్రతను బట్టి 10 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ఇంచార్జి పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీపీ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనదారులు తమ వెంట వాహన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, తనిఖీల సమయంలో పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# బీసీ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లాల ఇంఛార్జిగా పల్లికొండ నర్సయ్య

**నిజామాబాద్, డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** రాష్ట్ర బీసీ ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని ఆ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గారావు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కీలక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ – కామారెడ్డి జిల్లాల ఇన్చార్జిగా గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన పల్లికొండ నర్సయ్యకు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గండికోట రాజన్న (వడ్డెర), జిల్లా ఉపాధ్యక్షుడిగా దొనకంటి నరసయ్య (రజక)లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులకు నియామక



పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా మరియు మండల స్థాయి కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్చార్జి నర్సయ్యను ఆదేశించారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై, వారి సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ఫెడరేషన్ అండగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో కమిటీలను పటిష్టం చేసి బీసీల ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు

## పాఠశాలల్లో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** బోధన్ మండలంలోని పలు పాఠశాలలను శనివారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కార్యక్రమాలపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన బేస్‌లైన్, మిడ్‌లైన్ పరీక్షల ఫలితాలను రికార్డుల ఆధారంగా పరిశీలించి, వారి అభ్యసన స్థాయిని విశ్లేషించారు. సబ్ కలెక్టర్ స్వయంగా విద్యార్థులతో ముచ్చటించి వారి ప్రతిభను పరీక్షించారు. విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ భాషలను చదువుతున్న తీరును ప్రత్యక్షంగా గమనించారు. విద్యార్థులు చూపిన ప్రతిభ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నాణ్యమైన బోధన అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయ బ ృందాన్ని సబ్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల రికార్డుల నిర్వహణ మరియు విద్యా కార్యక్రమాల అమలు తీరుపై సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ఇదే పట్టుదలతో క ృషి చేస్తే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆకాంక్షించారు.

## జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న జీవో 252 ను సవరించాలి.. జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్..

**- హక్కుల సాధన కోసం కదం తొక్కిన మేడ్చల్ జర్నలిస్టులు..!**

**జీవో 252 ను వ్యతిరేకిస్తూ**
**మేడ్చల్ కలెక్టరేట్ ముందు**
**టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ధర్నా..!**
**సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం..!**
**రెండు కార్డుల విధానాన్ని స్వస్తి పలకాలి.. బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్‌లి కోల వెంకటేశ్వర్లు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ..**
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెం. 252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ బ ృందం బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే (%ఖఔజీ-ఎ%-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు




శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లా జర్నలిస్టులతో కలిసి ఆందోళన ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి,మల్కాజ్గిరి మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ,అక్రిడిటెషన్ కార్డులకోత విధించే జీవోలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ 252 జీవో తీసుకురావడం శోచనీయమన్నారు. లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదన్నారు. కొత్త జీవో వల్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటెషన్ కార్డులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని, జీవో 252 జర్నలిస్టు జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదనీ , దీని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.పాత జీవో 239 యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్ కు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందరరేగా బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు కోరారు.ధర్నా అనంతరం జర్నలిస్టు సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారులి అక్రిడిటెషన్ కార్డులతో పాటు జర్నలిస్టుల సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వానికి, మా సమస్యలను పరిష్కరించమని, మీ ద్వారా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా వారు కోరారు. మేడ్చల్ జిల్లా జర్నలిస్టులను ద ృష్టిలో పెట్టుకుని అక్రిడేషన్ల కార్డులను కోత విధించవద్దని కోరగా అదన కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల విషయంలోనూ సాధ్యాసాధ్యాలను కలెక్టర్ కలెక్టర్ తో చర్చించి త్వరలోనే నిర?యం తీసుకుంటామని అదనపు కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శివాజీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు, మేడ్చల్ జిల్లా స్టాపర్స్, మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, రవిచంద్ర (దిశ,) , రామారావు (నమస్తే తెలంగాణ) , హనుమంత రెడ్డి (విజయ క్రాంతి), రచ్చ శ్రీనివాస్ (ఆంధ్రప్రభ),, భరత్ కళ్యాణ్ (జనం సాక్షి), కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు సుధీర్ మంకాల, క ృషా?రెడ్డి, కూకట్పల్లి అధ్యక్ష కార్యదర్శులు యాకయ్య నాగరాజు మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు , బండారి జార్జ్ విల్సన్, గిరి గౌడ్ కాప్రా ప్రెస్ క్లబ్ కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్ కుమార్ రావు, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ జవహర్ నగర్ ప్రెస్ క్లబ్, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్ మేడ్చల్ ప్రెస్ క్లబ్ షామీర్పేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ నేత, అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, సోమయ్య నాగభూషణ చారి,నవీన్ కుమార్, మల్కాజ్గిరి పార్లమెంట్ అధ్యక్షులు మురళి యాదవ్, జిల్లా నియోజకవర్గ నాయకులు,, వెంకట నాయుడు,అక్కల రాజు గౌడ్, పాండుగౌడ్ నమస్తే తెలంగాణ బాపు కొలిపాక వెంకట్, బాన్సువాడ వెంకట్ ఎర్రోళ్ల బాబు ఎర్రోళ్ల క ృష? ఎర్రం పెంటయ్య వీరేడ్ శివకుమార్ పిట్ల శివకుమార్ పక్కనే పాండురంగం బిక్షపతి యాకూబ్ శ్రీనివాస్ ప్రసాద్,, రామక ృష?, బబ్బి కాంత్, జవహర్ నగర్ నాయకులు, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, పోరండ్ల యాదగిరి, పెద్ది రమేష్,తుని రమేష్ చారి, తుటి శ్రీనివాస్ వెంకటక ృష?, లక్ష్మణ్, మధు, ప్రశాంత్ నరేష్ చారి, రాము పురేందర్ శ్రీధర్, పందిరి శ్రీనివాసులు, కిట్టు వంశీ, రాజు రాజేందర్ కుమార్, నాగేందర్ అబ్దుల్, మల్లేష్ నర్ర శ్రీనివాసరెడ్డి శివకుమార్, సందీప్ శ్రీనివాస్, కనకయ్య, వెంకట్ కుమారస్వామి, నరేష్ జి ఎన్ కిషోర్ మంద స్వామి దాస్, నవీన్ చారి అరుణ్ శ్రీధర్ మే రోజు రామబ్రహ్మం బుచ్చిరెడ్డి మల్లేష్ గౌడ్ రఘు,,యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు

# పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్లు ఇవ్వాలి

**నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట డెస్క్ జర్నలిస్టుల నిరసన**
**జీవో 252ను రద్దు చేయాలని డిమాండ్**
**ఏవోకు వినతిపత్రం అందజేత**

**నిజామాబాద్, డిసెంబర్ 27(డీడీ9 వార్త) :**
డెస్క్ జర్నలిస్టులకు పాత పద్ధతిలోనే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట డెస్క్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్?టీ) ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా జర్నలిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందరరేగా డెస్క్ జర్నలిస్టులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో 252ను తీసుకువచ్చి డెస్క్ జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డుల పేరుతో జర్నలిస్టుల మధ్య విభజన తీసుకురావాలని ప్రభుత్వం కుట్ర పన్నుతోందని




ఆరోపించారు. క్షేత్రస్థాయి విలేకరులు, డెస్క్ జర్నలిస్టులు సమన్వయంతో పనిచేస్తేనే పత్రికా రంగం మనుగడ సాధ్యమవుతుందని, కానీ ప్రభుత్వం మాత్రం తమ పట్ల వివక్ష చూపడం దారుణమన్నారు. రాత్రి సమయాల్లో కంటిమీద కునుకు లేకుండా, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా పనిచేస్తున్న తమను చిన్నచూపు చూడటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వివాదాస్పద జీవో 252ను తక్షణమే రద్దు చేయాలని, గతంలో మాదిరిగానే అందరికీ సమానంగా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్‌జిల్లా డెస్క్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 27(డీడీ9 వార్త) :** జిల్లాలోని రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని, అన్ని సహకార సంఘాల గోడౌన్లలో యూరియా నిల్వలు నిరంతరం అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ వినయ్ క ృషా?రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నిజామాబాద్ నగర శివారులోని ఖానాపూర్ ప్రాంతంలో ఉన్న ఎరువుల గిడ్డంగిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా గిడ్డంగిలోని యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్లను క్షుణ?ంగా తనిఖీ చేశారు. రికార్డుల్లో ఉన్న నిల్వలకు, గోడౌన్లలో ఉన్న నిల్వలకు సరిపోలిక ఉందో లేదో సరిచూశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ ద ృష్ట్యా రైతుల అవసరాలకు తగినట్లుగా అన్ని



ప్రాంతాలకు ఎరువులను ఎప్పటికప్పుడు చేరవేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎరువుల పంపిణీ తీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడా నిల్వల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడితే సహించేది లేదని, విధుల్లో నిర్లక్ష్యం వహించే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, గిడ్డంగి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓం నమోభగవతే వాసుదేవాయ, గోవిందా గోవిందా నామాలతో మారు మారు మ్రోగిన బరంపూర్ గుట్ట!















**బజార్ హత్నూర్, డిసెంబర్ 27(డిడి9వార్త ):-**
బజార్ హత్నూర్ మండలంకు అనుకుని ఉన్న తలమడుగు మండలంలోని బరంపూర్ గుట్ట శనివారం రోజు ఓం నమో భగవతే వాసుదేవాయ, గోవిందా గోవిందా అనే నామ స్మరణతో మారు మ్రోగింది. నిత్యం ఇక్కడ వెలసిన పురాతన వెంకటేశ్వర స్వామి వారు పూజలుఅందుకొంటూ భక్తులకోరికలు తీర్చుతున్నారు.ఎప్పటినుంచో వెలసిన వెంకన్న కు ఇటీవల భక్తుల రాకతో సందడి నెలకొంటుంది.నిత్యం మామూలుగానే దుపందీపమ్ తో పూజలు చేస్తున్నప్పటికి శనివారం రోజు మాత్రం పెద్ద మొత్తం లో భక్తులు ఆటోలు, వ్యాన్లు, జీపులు, బైక్లతో వస్తారు. ఈ సందర్భంగా ఇక్కడ భజనలు, కీర్తనలు చేస్తూ, అధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తారు. శనివారం రోజు వచ్చే వారికి ఇక్కడ 3 గంటల నుంచి భోజనాలు ఏర్పాట్లు బరంపూర్ గ్రామ ప్రజలు ఏర్పాట్లు చేస్తారు. ప్రతీ శని వారం ఎవరో ఒక భక్తుడు అన్న దానం ఖర్చులు బరి స్తారు.లేని పక్షంలో మందిరం కమిటీ ఈ కార్యక్రమంచేస్తుంది. ఇక్కడ ప్రత్యేకంగాపల్లెములలో మాత్రమే భోజనం వడ్డిస్తారు. ప్లాస్టిక్వస్తువులుని షేధం.కాషాయవస్త్రాలు ధరించిన వాలం టారి కార్యకర్తలు సాయంత్రం వరకు వచ్చిన భక్తులకు సేవా చేస్తారు. భక్తుల సౌకర్యం కోసం నీటిసౌకర్యంగుట్టపైవరకుఉందిఅయితే గుట్ట దగ్గరివరకువాహనాలురాకపోకలుసాగించుటకు మాత్రం రోడ్డు ఇరుకుగా ఉంది. అక్కడక్కడ వంతెనలు కట్టాల్సిన అవసరం ఉంది.స్థానిక ప్రజా ప్రతినిధులు, బరంపూర్ గ్రామం నుంచి గుట్ట వరకు బిటీ రోడ్డు విస్తరణ చేసి సౌకర్యం చేయాలనీ పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారసుమారు ఒక కిలో మీటర్ దూరం మాత్రమే ఉంది కనుక ఎమ్మెల్యే, ఎంపీలకు గానీ, డబ్బులు ఉన్న పెద్ద ధనవంతులకు గానీ ఈ రోడ్డు బాగు చేయించుట ఏమంతా కష్టం ఐన పని కాదని అంటున్నారు. అన్న దానం గుట్ట వద్ద చేస్తున్న భక్తులకు ఎంతటి పుణ్యం లభిస్తుందో వెంకన్న సన్నిధి వరకు రోడ్డు కల్పి%శీ%చిన వారికి అంతటి పుణ్యమే లభిస్తుందని పలువురు భక్తులుఅభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.